క్లుప్తంగా

ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరించిన దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం శ్రీఅయ్యప్ప క్షేత్రంలో ఉపాలయంలో కొలువై ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ కీసరి రామిరెడ్డి తెలిపారు. ఆలయంలో బుధవారం దేవీ శరన్నవ రాత్రుల ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా 9 రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: విజయదుర్గ అమ్మవారి ప్రథమ శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

ముత్యాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం



విశేషాలంకరణలో ముత్యాలమ్మ తల్లి

చింతలపూడి: చింతలపూడి పట్టణంలో ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక వెలమపేటకు చెందిన ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పంటలు పండాలని, ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని గత ఆరు దశాబ్దాలకు పైగా ఏటా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేషనల్ మెమరీ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ



ప్రతిభ చూపిన తండ్రీ కూతుళ్లు

జంగారెడ్డిగూడెం: వరల్డ్ మెమరీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీన బెంగుళూరులో నిర్వహించిన నేషనల్ మెమరీ చాంపియన్ షిప్‌లో జంగారెడ్డిగూడెంకు చెందిన కాసర సుభాష్‌రెడ్డి, ఆయన కుమార్తె కాసర ప్రతిభా సరోజారెడ్డి ప్రతిభ కనబరిచారు. వర్ల్స్ ఈవెంట్‌లో సుభాష్‌రెడ్డి 3వ స్థానాన్ని కైవసం చేసుకోవడంతోపాటు స్పీడ్ అండ్ రాండమ్ నెంబర్స్, నేమ్స్, ఫేసెస్, స్పీడ్ కార్డ్స్, హిస్టారికల్ డేట్స్ అంశాల్లో ఐదు మెడల్స్ సాధించారు. 6వ తరగతి చదువుతున్న ప్రతిభా సరోజారెడ్డి వర్ల్స్ ఈవెంట్‌లో 8వ ర్యాంకు పొంది మెడల్‌ను సాధించింది. ఈ సందర్భంగా తండ్రీ కూతురును పలువురు అభినందించారు.

జిల్లా కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు పూలమొక్క అందజేస్తున్న జేసీ లావణ్యవేణి

బుట్టాయగూడెం: జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బుట్టాయగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్‌కు జేసీ పూల మొక్కను అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు కలెక్టర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు వ్యక్తిగతంగా, వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు.

మాంసం దుకాణాల్లో కాటాల సీజ్

ద్వారకాతిరుమల: స్థానిక మాంసం దుకాణాల్లోని ఎలక్ట్రానిక్ కాటాలను ఏలూరు లీగల్ మెట్రాలజీ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అన్ని దుకాణాల్లోని కాటాలు తేడా ఉన్నట్టు గుర్తించారు. ఒక కేజీకి 100 గ్రాముల మాసం తక్కువ తూగుతున్నట్టు గుర్తించామని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. 5 కాటాలను సీజ్ చేసి, దుకాణదారులపై కేసులు నమోదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

జూదరుల అరెస్ట్

జంగారెడ్డిగూడెం: పేకాట శిబిరంపై బుధవారం జంగారెడ్డిగూడెం పోలీసులు దాడులు చేశారు. తమకు అందిన సమాచారం మేరకు వేగవరం తూర్పు పేటలో దాడులు చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేశామని ఎస్సై ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. జూదరుల నుంచి రూ.2 వేలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్.. జగనన్న లక్ష్యం

జంగారెడ్డిగూడెం: ఆరోగ్యాంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యమని పోలవరం ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పేర్కొన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెంలో 1 నుంచి 6 సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయం పరిధిలో వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి వైద్యసేవలు అందిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదవాడు ఆసుపత్రికి వెళ్లాలంటే తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొనేవారని, అటువంటి పరిస్థితి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉపశమనం కల్పించిందన్నారు. ప్రభుత్వమే అన్ని రకాల వైద్యసేవలు, పరీక్షలు, ఆపరేషన్‌లు ఉచితంగా పేదవాడికి అందిస్తోందన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా చేసుకుని జగనన్న ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఇప్పటికే ఆసుపత్రుల అభివృద్ధితో పాటు, నూతనంగా విలేజ్, అర్బన్ హెల్త్ సెంటర్‌లు ఏర్పాటు చేసి వైద్యసేవలను అందుబాటులో ఉంచారన్నారు. దీనికి అదనంగా నేడు జగనన్న సురక్షతో వైద్యాన్ని ప్రజలకు చేరువగా ఉంచి మునుపెన్నడూ ఏ ముఖ్యమంత్రి చేయని మంచి కార్యక్రమాన్ని జగన్ నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, మున్సిపల్ వైస్ చైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు చిటికెల అచ్చిరాజు, వామిశెట్టి హరిబాబు, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, మేడవరపు విద్యాసాగర్, తాతకుంట్ల రవికుమార్, వందనపు వెంకటేశ్వరరావు, చిప్పాడ వెంకన్న, గూడపాటి రాధాకృష్ణ, కౌన్సిలర్‌లు, కమిషనర్ పి.భవానీ ప్రసాద్, తహసీల్దార్ కె.స్లీవజోజి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల తదితరులు పాల్గొన్నారు.

చక్రదేవరపల్లిలో...

జంగారెడ్డిగూడెం రూరల్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. చక్రదేవరపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించారు. ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ సాయిల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైఎస్సార్‌సీపీ నాయకులు దండుధనరాజు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం : జగనన్న ఆరోగ్య శిబిరంలో మాట్లాడుతున్న చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా



జంగారెడ్డిగూడెం: శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



కామవరపుకోట: రోగులకు మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ రమేష్

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

చింతలపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్ పిలుపునిచ్చారు. యర్రగుంటపల్లి సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశ్యమన్నారు. అందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి ధ్దకే వచ్చి వైద్యులు వైద్య సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. శిబిరంలో నిపుణులైన వైద్యులతో పాటు పీహెచ్‌సీ వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ కార్డులను అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తుల్లిమిల్లి రాణి, వైస్ ఎంపీపీ ఎస్. వరలక్ష్మి, ఎంపీటీసీ టి విజయభాస్కర్, ఎంపీడీఓ మురళీకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ షేక్‌షకీలా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ వైద్యం

పోలవరం రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చిందని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. పోలవరం మండలం ఇటుకలకోట గ్రామ పంచాయతీ వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మెగా వైద్యశిబిరం నిర్వహించి వైద్యపరీక్షలు నిర్వహించారు. 320 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. సర్పంచ్ సున్నం చంద్రమ్మ, పార్టీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, ఎంపీడీవో జి.శ్రీను, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.ప్రసాద్, కార్యదర్శి వై.కొండలరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సున్నం గంగాజలం, వైద్యాధికారులు ఫణి, వినీత, నిఖిల్, మురళీధర్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొంగుటూరులో ఆరోగ్య సురక్ష

కొయ్యలగూడెం: పొంగుటూరులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 410 మంది వైద్యసేవలు పొందారు. ఇందులో 14 మందికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం, ఏలూరు హాస్పిటల్స్‌కు వైద్యాధికారులు రిఫర్ చేశారు. శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, సర్పంచ్ పసుపులేటి రాంబాబు, ఎంపీటీసీ నేలపోలు దుర్గారావు పరిశీలించారు. గురువారం యర్రంపేట, సరిపల్లి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు.

మారుమూల ప్రాంతానికి వైద్యం అందించడమే లక్ష్యం

కామవరపుకోట: మారుమూల ప్రాంతానికి సైతం వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని జెడ్పీటీసీ, జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ కడిమి రమేష్ అన్నారు. మండలంలో ఈస్ట్ యడవెల్లి గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రమేష్ మాట్లాడుతూ పేదవారు సైతం మెరుగైన వైద్యం పొందాలంటే, ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీకి గురై, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా, గ్రామాలో మారుముల ప్రాంతానికి సైతం వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కనుక ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న ఈ వైద్య సేవలను వినియోగించుకుని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ కె.శ్రీదేవి, ఎంపీటీసీ లోకాల వెంకటేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ సునీల్ వర్మ, సచివాలయం కన్వీనర్ సత్యనారాయణ, రామచంద్రరావు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

ద్వారకాతిరుమల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని ఐఎస్ రాఘవాపురం ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, మండల వైద్యాధికారి డాక్టర్ బాలు ప్రకాష్‌కు పలు సూచనలిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి మెరుగైన ఉచిత చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ దాకారపు బంగారమ్మ, దాకారపు అగ్గియ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బల్లే నారాయణరావు, బోడపాటి చంద్రరావు, ఐఎస్ జగన్నాధపురం సర్పంచ్ పసుపులేటి ఏసుబాబు, పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు మటపర్తి పుల్లయ్య, పసుపులేటి సాయిబాబా, మండల సచివాలయాల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, మానుకొండ సుబ్బారావు, బొండాడ వెంకన్నబాబు, జాని, దాసరి ఏసురత్నం తదితరులున్నారు.



ద్వారకాతిరుమల: ఐఎస్ రాఘవాపురంలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి

1500 మందికి వైద్యసేవలు

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని సెయింట్ జాన్సన్ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో కళ్లు, చెవులు, బీపీ, షుగర్, గుండె సంబంధిత సమస్యలు, దీర్ఘకాలిక సమస్యలపై వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 1500 మంది వైద్యసేవలు పొందారు.



జంగారెడ్డిగూడెం రూరల్: చక్రదేవరపల్లిలో మాట్లాడుతున్న చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా



చింతలపూడి: యర్రగుంటపల్లిలో ఆరోగ్య సురక్ష కార్డును అందచేస్తున్న ప్రజాప్రతినిధులు



పోలవరం రూరల్: ఇటుకలకోట వైద్యశిబిరంలో మందులను పరిశీలిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి



కొయ్యలగూడెం: పొంగుటూరులో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

కొయ్యలగూడెంలో 97.9 శాతం పింఛన్ల పంపిణీ



గంగవరంలో లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తున్న వలంటీర్లు



పెద్దేవంలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్

కొయ్యలగూడెం: మండల వ్యాప్తంగా బుధవారం నాటికి పింఛన్ల పంపిణీ 97.9 శాతం పూర్తయిందని ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీలక్ష్మీ పేర్కొన్నారు. మండలంలో పింఛన్ లబ్ధిదారులు 10,523 మందికిగాను ఇప్పటివరకు 10295 మందికి పింఛన్ అందజేశామన్నారు. నూతనంగా దరఖాస్తులు చేసుకున్న 146 మందికి అర్హతలను బట్టి త్వరలోనే పింఛన్ మంజూరు చేస్తామన్నారు. గంగవరం గ్రామంలో నూటికి నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తిచేసి వలంటీర్లు ప్రజల ప్రశంసలు అందుకున్నా రని తెలిపారు. సింగలూరి వెంకటేశ్వరరావు, వనమాల అనురాధ, బోగోలు వెంకటలక్ష్మి, బుసనబోయిన శ్రీలత, తాతపూడి సరిత, ఉండి రూప, కొడాలి ఉషారాణి తదితర 8 మంది వలంటీర్లు కలిసి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారని అన్నారు.

పెద్దేవంలో పింఛన్ అందజేత

పోలవరం రూరల్: పోలవరానికి చెందిన యర్రమళ్ల అమ్మాజీ వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారు. ఆమె ఆపరేషన్ నిమిత్తం పెద్దేవంలో ఉన్న కుమార్తె ఇంట్లో ఉంటోంది. ఈనెల పింఛన్‌ను వలంటీర్ ముంగర వెంకటరమణ పెద్దేవం వెళ్లి ఆమెకు పింఛన్ అందజేశారు. వలంటీర్ సేవలను పలువురు అభినందించారు.

నేనూ ఎంఎస్ ఆఫీస్ నేర్చుకున్నాను

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

బుట్టాయగూడెం: తాను ఇంటర్ చదువుతున్న సమయంలో ఎంఎస్ ఆఫీస్ నేర్చుకున్నానని అది ఇప్పటికీ తనకెంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం ఆయన బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల గ్రౌండ్‌లో మొక్కలు నాటారు. అలాగే విద్యార్థులను రక్తహీనత, పౌష్టికాహార లోపం గురించి అడిగి తెలసుకున్నారు. కళాశాల వసతి గృహంలో అదనంగా మరో 150 మందికి డార్మీటరీ నిర్మాణానికి అనుమతిని మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని ఐటీడీఏ పీఓ ఎం.సూర్యతేజను ఆదేశించారు. అదేవిధంగా కళాశాల సమీపంలోని స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా తరగతులను కలెక్టర్ సందర్శించారు. శిక్షణ పొందుతున్న వారిని శిక్షణా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంఎస్ వర్డ్, ఎక్సెల్ కాలిక్యులేట్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో పూర్తి అవగాహన పొందాలని కలెక్టర్ సూచించారు. ఎంఎస్ ఆఫీస్ ఎక్కడికి వెళ్లినా ఉపయోగపడుతుందని చెప్పారు. తాను కూడా ఇంటర్ చదువుతున్న సమయంలో ఎంఎస్ ఆఫీస్ నేర్చుకున్నానని అది ఇప్పటికీ తనకెంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పి.శ్రీపూజ, డీఎంహెచ్ఓ ఎస్.శర్మిష్ఠ, ఐసీడీఎస్ పీడీ విజయలక్ష్మి, ఆర్డీఓ ఎం.ఝాన్సీరాణీ, డీఈవో శ్యామ్ సుందర్, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, తహసీల్దార్ ఎస్.శారా శాంతి, సీడీపీఓ ఇ.తులసి, కళాశాల ప్రిన్సిపాల్ భక్తహనుమాన్, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ కుక్కల వరలక్ష్మీ, సర్పంచ్‌లు మండకం రామలక్ష్మీ, తెల్లం వెంకాయమ్మ, సూపర్‌వైజర్ కంగాల ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

బుట్టాయగూడెం-5 అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు ఘన స్వాగతం పలికారు. అక్కడ ఉన్న గర్భిణీ కోసూరి స్వప్న ఆరోగ్యం గురించి అడిగి తెలుసకున్నారు. పిల్లలకు దుస్తులు, బ్యాగ్‌లు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు.

రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

- చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా
- కేతవరంలో రహదారి నిర్మాణ పనులు ప్రారంభం



శంకుస్థాపన అనంతరం ప్రారంభమైన పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం కేతవరం నుంచి పులివాగు వరకు రూ.1.69 కోట్ల నిధులతో రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే ఎలీజా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేతవరం వెళ్లే రహదారి గత 24 ఏళ్లుగా ఎటువంటి నిర్వహణకు నోచుకోక రాకపోకలు సాగించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ వచ్చారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో నిధులు కేటాయించి రహదారి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. మరో వారం రోజుల్లో రహదారి పనులు పూర్తయి ప్రజల ఇబ్బందులు తీరనున్నాయని అన్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో రహదారులు నిర్మాణాల పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతీ గ్రామం అభివృద్ధి చేసేలా ముందుకు సాగుతున్నామన్నారు. ఒక పక్క సంక్షేమం, మరో వైపు అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరదా వెంకట సత్యవతి, ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, కోఆప్షన్ సభ్యులు లాల్ అహ్మద్, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఇబ్బందులు తీరనున్నాయి



కేతవరం వెళ్లే రహదారి ధ్వంసం కావడంతో అనేక ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగించాల్సి వచ్చేది. చాలా ఏళ్లుగా ఈ రహదారికి ఎటువంటి మరమ్మతులు చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వంలో నిధులు కేటాయించి రహదారి పనులు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉంది. ఇక నుంచి ఇబ్బందులు తీరనున్నాయి.

– కొప్పిరిశెట్టి రవి, కేతవరం

రహదారి పనులు చేపట్టడం సంతోషకరం



గోతులమయంగా మారిన కేతవరం వెళ్లే రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా ఉండేది. వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతుండేవారు. రాత్రి సమయాల్లో ఈ రహదారిపై ప్రయాణం మరింత ఇబ్బందిగా ఉండేది. ప్రస్తుత ప్రభుత్వంలో నిధులు కేటాయించి రహదారి పనులు చేపట్టడం సంతోషం కలిగించింది.

– గోక పేర్రాజు, కేతవరం

నూతన కార్యవర్గం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని శ్రీ సీతారామ కాలక్షేప కళ్యాణ మండపంలో ఇటీవల జరిగిన మహాసభలో మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు కె.వి.ఫ్లేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా కంతేటి వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా దోసూరి పెద నాగరాజు, కార్యదర్శిగా నిమ్మల సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శిగా మండల అప్పలస్వామి, కోశాధికారిగా వెల్లంకి దుర్గాప్రసాద్, కమిటీ సభ్యులుగా దోసూరి చిననాగరాజు, మోటుమర్రి బాలు తదితరులు ఎన్నికయ్యారన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట సీపీఐ ధర్నా

కుక్కునూరు: విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాలని కోరుతూ బుధవారం కుక్కునూరు సబ్‌స్టేషన్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ కుక్కునూరు మండలంలో నిత్యం విద్యుత్ అంతరాయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కోతలు లేకుండా విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని కోరారు. సీపీఐ నాయకులు కొన్నె లక్ష్మయ్య, కురాకుల బాబురావు పాల్గొన్నారు.

క్షేత్రంలో పారిశుధ్య పనులు

ద్వారకాతిరుమల: జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు క్షేత్రంలో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్‌ను బుధవారం నిర్వహించారు. స్థానిక గుడిసెంటర్‌తో పాటు, క్షేత్రంలోని ప్రధాన కూడళ్లను, రహదార్లను శ్రీవారి దేవస్థానం స్వీపర్లు, అలాగే గ్రామ పంచాయతీ స్వీపర్లు ఉదయం 8 గంటల నుంచి శుభ్రం చేశారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు.

విర్డ్‌లో 114 మందికి వైద్య పరీక్షలు

ద్వారకాతిరుమల: స్థానిక శ్రీ వేంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ రిహ్యాబిలిటేషన్ ఫర్ ది డిజేబుల్డ్ (విర్డ్) ఆస్పత్రిలో ఈనెల 1 నుంచి 4 వరకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కామినేని శ్రీనాథ్ 114 మంది రోగులకు వైద్య పరీక్షలు జరిపి, అందులో అవసరమైన 18 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఆస్పత్రి ట్రస్ట్ చైర్మన్ ఎస్వీ సుధాకరరావు, ట్రస్ట్ సభ్యులు ఐవీఆర్ సుధాకర్, వి.నారాయణమూర్తిల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో, తనతో పాటు వైద్యులు నాగేంద్ర, హమీద్, బాలాజీ, విహారి, సింధు, కె.శ్రీనివాస్ రోగులకు సేవలందించినట్టు డాక్టర్ ఎం.భవ్యచంద్ తెలిపారు.